रजिस्टी सं डी--२२१
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి--221

[PRICE : Rs: 5.00 Paise
మూల్యము: రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురించబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं ३ | नई दिल्ली | सोमवार | ९ अगस्त, १९९३ / १८ श्रावण, १९१५ शक | खंड ८ |
| No. 3 | New Delhi | Monday | 9th August, 1993 / 18th Sravanam, 1915 Saka | Vol. 8 |
| సంఖ్య 3 | న్యూఢిల్లీ | సోమవారము | 9 ఆగస్టు, 1993 / 18 శ్రావణం, 1915 శక | సంపుటము 8 |

## MINISTRY OF LAW AND JUSTICE

## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 28th July, 1993/6th Sravanam, 1915 Saka

The translations in Telugu of the following, namely :-

(1) The Cooperative Societies Act, 1912 (Act 2 of 1912); (2) The Societies Registration Act, 1860 (Act 21 of 1860); (3) The Handlooms (Reservation of Articles for Production) Act, 1985 (Act 22 of 1985); (4) The Carriers Act. 1865 (Act 3 of 1865); (5) The Explosives Act, 1884 (Act 4 of 1884) and (6) The Disturbed Areas (Special Courts) Act, 1976 (Act 77 of 1976) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts ( Central Laws) Act, 1973 (Act 50 of 1973).

శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

(శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 22 జూలై, 1993/6 శ్రావణం, 1915 శక

ఈ క్రింది చట్టములు అనగా :--

(1) ది కోపరేటివ్ సొసైటీస్ యాక్టు, 1912 (1912 లోని 2వ చట్టము); (2) ది సొసైటీస్ రిజిస్ట్రేషన్ యాక్టు, 1860 (1860 లోని 21వ చట్టము); (3) ది హ్యాండ్‌లూమ్స్ (రిజర్వేషన్ ఆఫ్ ఆర్టికల్స్ ఫర్ ప్రొడక్షన్) యాక్టు, 1985 (1985 లోని 22వ చట్టము); (4) ది క్యారియర్స్ యాక్టు, 1865 (1865 లోని 3వ చట్టము); (5) ది ఎక్స్‌ప్లోజివ్స్ యాక్టు, 1884 (1884 లోని 4వ చట్టము) మరియు (6) ది డిస్టర్బ్డ్ ఏరియాస్ (స్పెషల్ కోర్ట్స్) యాక్టు, 1976 (1976 లోని 77వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# కల్లోలిత ప్రాంతాల (ప్రత్యేక న్యాయస్థానాల) చట్టము, 1976

(1976 లోని 77వ చట్టము)

(11 జూన్, 1976)

కొన్ని ప్రాంతాలలో కొన్ని అపరాధాలను సత్వరంగా విచారణ జరుపుట కొరకును అందుకు సంబంధించిన విషయాల కొరకును నిబంధనలు చేయుటకైన చట్టము.

భారత గణరాజ్యం యొక్క ఇరువది ఏడవ సంవత్సరంలో పార్లమెంటుచే ఈ క్రింది విధంగా శాసనము చేయనైనది:-

1. (1) ఈ చట్టాన్ని కల్లోలిత ప్రాంతాల (ప్రత్యేక న్యాయస్థానాల) చట్టము, 1976 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది జమ్మూ-కాశ్మీరు రాజ్యం మినహా యావద్భారత దేశానికి విస్తరించును.

(3) ఇది కేంద్ర ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా నియతం చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును; వేరువేరు రాజ్యాలకు లేక అందలి వేరు వేరు భాగాలకు వేరువేరు తేదీలను నియతం చేయవచ్చును.

2. ఈ చట్టములో సందర్భాన్నిబట్టి అర్థం వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఏ) "స్మృతి" అనగా క్రిమినల్ ప్రక్రియా స్మృతి, 1973 అని అర్థము; 1974 లోని 2.

(బీ) "కల్లోలిత ప్రాంతము" అనగా 3వ పరిచ్ఛేదం క్రింద కల్లోలిత ప్రాంతంగా ప్రఖ్యానించిన ప్రాంతమని అర్థము;

(సీ) ఏదేని కల్లోలిత ప్రాంతానికి సంబంధించి "కల్లోల కాలావధి" అనగా 3వ పరిచ్ఛేదం నిమిత్తం ఆ ప్రాంతం ఏ కాలావధిలో కల్లోలిత ప్రాంతంగా ఉండునో ఆ కాలావధి అని అర్థము;

(డీ) "అనుసూచిత అపరాధము" అనగా 3వ పరిచ్ఛేదంలో నిర్దేశించిన ఏదేని ప్రజాశాంతి మరియు ప్రశాంతి భంగంలో భాగంగా ఉన్న లేక దాని నుండి ఉత్పన్నమైన లేక దానికి సంబంధించిన అపరాధమైయుండి అనుసూచిలో నిర్దిష్ట పరచిన అపరాధమని అర్థము;

(ఈ) "ప్రత్యేక న్యాయస్థానము" అనగా 4వ పరిచ్ఛేదం క్రింద ఏర్పాటైన ప్రత్యేక న్యాయస్థానమని అర్థము;

(ఎఫ్) ఈ చట్టములో ఉపయోగించి నిర్వచింపబడక స్మృతిలో నిర్వచింపబడిన పదాలు, పదబంధాలు స్మృతిలో వాటికి ఈయబడిన అర్థాలనే కలిగి ఉండును.

3. (1) ఒక రాజ్యంలోని ఏదేని ప్రాంతంలో వేరువేరు మత, జాతి, భాషా లేక ప్రాంతీయ సముదాయాల సభ్యుల మధ్య లేక వేరువేరు కులాలకు లేక సమాజాలకు చెందిన సభ్యుల మధ్య అభిప్రాయ భేదాలు లేక వివాదాలు ఏర్పడిన కారణంగా ప్రజాశాంతికి, ప్రశాంతికి విస్తృతంగా భంగం ఏదేని ప్రాంతాన్ని కల్లోలిత ప్రాంతంగా ప్రఖ్యానించుట.

(i) కల్గినదని, లేక

(ii) కల్గుచున్నదని,

రాజ్యప్రభుత్వం అభిప్రాయపడినయెడల, రాజ్య ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా అట్టి ప్రాంతాన్ని కల్లోలిత ప్రాంతంగా ప్రఖ్యానించవచ్చును.

(2) ఏదేని ప్రాంతానికి సంబంధించి ఉపపరిచ్ఛేదం (1) క్రింద జారీచేసిన అధిసూచనలో, ఈ పరిచ్ఛేదం నిమిత్తం ఆ ప్రాంతం ఏ కాలావధిలో కల్లోలిత ప్రాంతంగా ఉండునో నిర్దిష్టపరచవలెను; అట్టి అధిసూచన జారీచేసిన తేదీ కంటె ఏదేని ముందు తేదీ నుండియే ఆ ప్రాంతంలో, ఉపపరిచ్ఛేదం (1)లో పేర్కొన్నట్లు ప్రజాశాంతికి, ప్రశాంతికి భంగం కల్గినదని రాజ్య ప్రభుత్వం అభిప్రాయపడిన యెడల అధిసూచనలో నిర్దిష్టపరచిన కాలావధి అట్టి తేదీ నుండి ప్రారంభము కావచ్చును:

అయితే—

(ఏ) అధిసూచన ప్రచురింపబడిన తేదీకి పూర్వపు మూడు మాసాల కంటే ముందు తేదీ నుండి ప్రారంభమగు ఏ కాలావధిని గాని అందులో నిర్దిష్టపరచరాదు; మరియు

(బీ) అట్టి అధిసూచనలో నిర్దిష్టపరచిన కాలావధిలో అధిసూచన ప్రచురింపబడిన తరువాతది అగు కాలం మొట్టమొదటి, మూడు మాసాలకు మించి ఉండరాదు. కాని రాజ్య ప్రభుత్వం అభిప్రాయంలో అట్టి ప్రాంతంలో ఉప పరిచ్ఛేదము (1) క్రింద పేర్కొన్నట్లు ప్రజాశాంతికి, ప్రశాంతికి భంగం కలుగుట కొనసాగుచున్నచో, రాజ్యప్రభుత్వం అట్టి కాలావధిని ఆయా సమయములందు తడవకు మూడు మాసాలకు మించని ఏదేని కాలావధిపాటు పొడిగించుటకు అట్టి అధిసూచనను సవరించవచ్చును:

అంతేకాక అట్టి ప్రాంతంలో ఉపపరిచ్ఛేదం (1)లో పేర్కొన్నట్లు ప్రజా శాంతికి మరియు ప్రశాంతికి ఇక భంగం ఉండదని రాజ్య ప్రభుత్వం అభిప్రాయ పడినచో, అది ఆ ప్రాంతానికి సంబంధించి ఆ ఉపపరిచ్ఛేదం క్రింద జారీచేసిన అధిసూచనను (మొదటోలే అయినను లేక పై వినాయింపు క్రింద సవరణ ద్వారా అయినను) అందులో నిర్దిష్టపరచిన కాలావధిని తదనుసారంగా పరిమితం చేయుటకు సవరించవచ్చును.

ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు.

4. (1) కల్లోలిత ప్రాంతాలలో జరిగిన అనుసూచిత అపరాధాలను సత్వరంగా విచారణ జరిపించు ఏర్పాటు చేయు నిమిత్తం, రాజ్య ప్రభుత్వం రాజపత్రంలో అధిసూచన ద్వారా అధిసూచనలో నిర్దిష్టపరచినట్టి కల్లోలిత ప్రాంతంలో లేక అట్టి ప్రాంతాలలో లేక అట్టి ప్రాంతానికి లేక ప్రాంతాలకు సంబంధించి అవసరమైనన్ని ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయవచ్చును.

(2) ప్రత్యేక న్యాయస్థానంలో ఒకే న్యాయాధీశుడు ఉండవలెను; రాజ్య ప్రభుత్వం కోరినమీదట ఉన్నత న్యాయస్థానం ఆ న్యాయాధీశుడిని నియమించవలెను.

<u>విశదీకరణ</u>:— ఈ ఉపపరిచ్ఛేదంలో "నియమించు" అను పదము స్మృతి యొక్క 9వ పరిచ్ఛేదమునకు గల విశదీకరణలో ఇచ్చిన అర్థమునే కలిగియుండును.

(3) ఏ వ్యక్తియైనను–

(ఏ) అతడు ఉన్నత న్యాయస్థానపు న్యాయాధీశునిగా నియమింపబడుటకు అర్హత కలిగియున్ననే తప్ప, లేక

(బీ) అతడు ఒక సంవత్సరం కన్న తక్కువకాని కాలావధి వరకు సెషన్సు న్యాయాధీశునిగా లేక అదనపు సెషన్సు న్యాయాధీశునిగా ఉండియున్ననే తప్ప–

ప్రత్యేక న్యాయస్థానపు న్యాయాధీశునిగా నియమింపబడుటకు అర్హుడు కాదు.

(4) ఉపపరిచ్ఛేదం (3)లో ఏమి ఉన్నప్పటికిని, ఏ రాజ్యంలోనైనను ప్రత్యేక న్యాయస్థానపు న్యాయాధీశుడుగా నియమింపబడుటకు మరియు అట్లు కొనసాగుటకు ఏ వ్యక్తియైనను తనకు, ఆ రాజ్యంలో సెషన్సు న్యాయాధీశులు పదవీ విరమణచేయు వయస్సు నిండిన పిమ్మట అర్హుడు కాడు.

5. (1) స్మృతిలో లేక ఏదేని ఇతర శాసనంలో ఏమి ఉన్నప్పటికిని, ఏదేని కల్లోలిత ప్రాంతంలో, అది కల్లోలిత ప్రాంతంగా ఉన్న ఏదేని కాలావధిలో ఎప్పుడైనను చేయబడిన అనుసూచిత అపరాధమును, ఆ కాలావధిలో గాని అట్టి కాలావధి తరువాతగాని, ఏ కల్లోలిత ప్రాంతంలో అపరాధం చేయబడినదో ఆ కల్లోలిత ప్రాంతంలో లేక ఆ కల్లోలిత ప్రాంతానికి సంబంధించి ఏర్పాటైన ప్రత్యేక న్యాయస్థానం మాత్రమే విచారణ జరుపవలెను. ప్రత్యేక న్యాయస్థానాల అధికారిత.

(2) ఏదేని అనుసూచిత అపరాధం యొక్క విచారణ జరుగుచున్నప్పుడు ప్రత్యేక న్యాయస్థానం అనుసూచిత అపరాధం కానట్టిదియు అదే విచారణలో అపరాధిపై స్మృతి క్రింద ఆరోపించబడినట్టిదియు అగు ఏదేని అపరాధమును కూడ, ఆ అపరాధం అనుసూచిత అపరాధమునకు సంబంధించినదైనచో, విచారణ జరుపవచ్చును.

6. (1) ప్రతి అనుసూచిత అపరాధం సంజ్ఞేయమైయుండును. ప్రత్యేక న్యాయస్థానాల ప్రక్రియ మరియు అధికారాలు.

(2) ప్రత్యేక న్యాయస్థానం ఏదేని అనుసూచిత అపరాధమును–

(ఏ) స్మృతి క్రింద అట్టి అపరాధం, స్మృతిలోని 209వ పరిచ్ఛేదం క్రింద సెషను న్యాయస్థానమునకు అప్పగించిన మీదట కేవలం సెషన్సు న్యాయస్థానం మాత్రమే విచారణ జరుపదగిన అపరాధమైనయెడల, ప్రత్యేక న్యాయస్థానం ఒక సెషన్సు న్యాయస్థానం అయిన ఎట్లో అట్లే

(బీ) ఏదేని ఇతర సందర్భంలో, అపరాధం కేవలం ప్రత్యేక న్యాయస్థానం మాత్రమే విచారణ జరుపదగినదని పబ్లికు ప్రాసిక్యూటరు నుండి ఒక ధ్రువ పత్రంతోపాటు సంగతులను గురించి అందిన పోలీసు రిపోర్టుపై–

సంజ్ఞానం చేయవచ్చును.

(3) ఏదేని అనుసూచిత అపరాధం స్మృతి క్రింద కేవలం సెషన్సు న్యాయస్థానం మాత్రమే విచారణ జరుపదగిన అపరాధమైనయెడల, సెషను న్యాయస్థానమునకు గల అధికారాలన్నియు ప్రత్యేక న్యాయస్థానమునకు ఉండును మరియు

వీలైనంతవరకు సెషను న్యాయస్థానంలో విచారణ జరుపుటకు స్మృతిలో విహితపరచిన ప్రక్రియ ననుసరించి అట్టి అపరాధమును అది ఒక సెషన్సు న్యాయస్థానం అయిన ఎట్లో అట్లే విచారణ జరుపవలెను.

(4) ఏదేని అనుసూచిత అపరాధం మూడు సంవత్సరాలకు మించిన కాలావధిక కారావాసంతో శిక్షింపబడు అపరాధమైనను, స్మృతి యొక్క నిబంధనల ననుసరించి కేవలం సెషను న్యాయస్థానం మాత్రమే విచారణ జరుపదగిన అపరాధం కానియెడల, ప్రత్యేక న్యాయస్థానం ఆ అపరాధమును సంజ్ఞానం చేసిన మీదట, స్మృతి యొక్క 207వ పరిచ్ఛేదం క్రింద మేజిస్ట్రేటు యొక్క కృత్యములను నిర్వహించవచ్చును; మరియు అటు తరువాత, అట్టి అపరాధం యొక్క విచారణను వీలైనంతవరకు, సెషను న్యాయస్థాన సమక్షమున జరిగెడి విచారణ కొరకు విహిత పరచిన ప్రక్రియ ననుసరించి, ఆ ప్రత్యేక న్యాయస్థానం ఒక సెషను న్యాయస్థానం అయియుండి ఆ కేసును స్మృతిలోని నిబంధనల క్రింద విచారణ కొరకు తమకు అప్పగించబడియుండిన ఎట్లో అట్లే జరుపవలెను.

(5) ఏదేని అనుసూచిత అపరాధం మూడు సంవత్సరాలకు మించని కాలావధికి కారావాసంతో లేక జుర్మానాతో లేక ఈ రెండింటితో శిక్షింపబడదగిన అపరాధం అయినయెడల స్మృతియొక్క 260వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదం (1)లో లేక 262వ పరిచ్ఛేదంలో ఏమి ఉన్నప్పటికిని ప్రత్యేక న్యాయస్థానం ఆ అపరాధమును, స్మృతిలో విహితపరచిన ప్రక్రియ ననుసరించి సంక్షిప్త పద్ధతిలో విచారణ జరుపవచ్చును; అట్టి విచారణకు, స్మృతిలో 263 నుండి 265 వరకు గల పరిచ్ఛేదాల నిబంధనలు వీలైనంతవరకు వర్తించును:

అయితే, ఈ ఉపపరిచ్ఛేదం క్రింద సంక్షిప్త విచారణానుక్రమంలో ప్రత్యేక న్యాయస్థానమునకు కేసు స్వభావమునుబట్టి దానిని సంక్షిప్తంగా విచారణ జరుపుట వాంఛనీయం కాదని తోచినపుడు, ప్రత్యేక న్యాయస్థానం, పరీక్షించిన ఎవరేని సాక్షులను తిరిగి పిలిపించి అట్టి అపరాధ విచారణ కొరకు స్మృతి యొక్క నిబంధనల ద్వారా నిబంధించిన రీతిగా ఆ కేసును తిరిగి ఆకర్ణించుటకు ఉపక్రమించ వలెను. మరియు సదరు నిబంధనలు మేజిస్ట్రేటుకు మరియు అతనికి సంబంధించి వర్తించునట్లుగా ప్రత్యేక న్యాయస్థానమునకును దానికి సంబంధించియు వర్తించును:

అంతేకాక ఈ పరిచ్ఛేదం క్రింద ఒక సంక్షిప్త విచారణలో ఏదేని దోష స్థాపన జరిగిన సందర్భంలో ప్రత్యేక న్యాయస్థానం రెండు సంవత్సరాలకు మించని కాలావధికి కారావాస దండనోత్తరువు చేయుట శాసనసమ్మతమై ఉండును.

(6) ఏదేని అపరాధంతో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని సంబంధం లేదా ప్రమేయం కలిగియున్నాడని భావింపబడిన ఏ వ్యక్తి సాక్ష్యమునైనను పొందు దృష్టితో ప్రత్యేక న్యాయస్థానం, అట్టి వ్యక్తిని ఆ అపరాధమునకును దానిని చేయుటలో కర్తగ గాని దుష్ప్రేరకుడుగ గాని సంబంధం ఉన్న ప్రతి ఇతర వ్యక్తికిని సంబంధించి పరిస్థితులన్నింటిని అతడు ఎరిగియున్నంతమేరకు సంపూర్ణముగను యదార్థముగను వెల్లడించవలెనను షరతుపై క్షమింపజూపవచ్చును; అట్లు క్షమింపజూపుటను స్మృతిలోని 308వ పరిచ్ఛేదం నిమిత్తం, దానిలోని 307వ పరిచ్ఛేదం క్రింద క్షమింపజూపబడినదిగా భావించవలెను.

కేసులను నియమిత (రెగ్యులరు) న్యాయస్థానాలకు బదిలీచేయు అధికారము.

7. ఏదేని అపరాధమును సంజ్ఞానం చేసిన తరువాత ఆ అపరాధం అనుసూచిత అపరాధంకాదని ప్రత్యేక న్యాయస్థానం అభిప్రాయపడినయెడల ఆ కేసు విచారణ జరుపుటకు తనకు అధికారిత లేనప్పటికిని ఆ కేసును స్మృతి క్రింద అధికారిత గల

న్యాయస్థానమునకు విచారణ కొరక్కై బదిలీ చేయవలెను; ఆ కేసు బదిలీ చేయబడిన న్యాయస్థానం తాను ఆ అపరాధమును సంజ్ఞానం చేసియుండిన ఎట్లో అట్లే ఆ కేసులో చర్య తీసికొనుటకు ఉపక్రమించవలెను.

8. స్మృతిలోని అధ్యాయములు 29 మరియు 30ల ద్వారా ఉన్నత న్యాయస్థానమునకు ఒసగబడిన అధికారాలన్నింటిని, అవి వర్తించదగియున్నంతమేరకు ఒక ప్రత్యేక న్యాయస్థానం, ఉన్నత న్యాయస్థాన అధికారితాపరిధి స్థానిక హద్దులలో కేసుల విచారణ జరుపుచున్న సెషను న్యాయస్థానం అయియుండిన ఎట్లో అట్లే ఉన్నత న్యాయస్థానం వినియోగించవచ్చును. అపీలు మరియు పునరీక్షణ.

9. (1) స్మృతిలో లేక ఏదేని ఇతర శాసనంలో ఏమి ఉన్నప్పటికిని ఈ చట్టపు నిబంధనలు అమలు కలిగియుండును, కాని ఈ చట్టములో అభివ్యక్తంగా నిబంధించబడినట్లు తప్ప, స్మృతిలోని నిబంధనలు, ఈ చట్టపు నిబంధనలకు అననుగుణంగా లేనంతమేరకు ప్రత్యేక న్యాయస్థానం సమక్షమునగల చర్యలకు వర్తించును; స్మృతిలోని సదరు నిబంధనల నిమిత్తం, ప్రత్యేక న్యాయస్థానమును సెషన్సు న్యాయస్థానంగా భావించవలెను; ప్రత్యేక న్యాయస్థానం సమక్షంలో అభియోగమును నడుపు వ్యక్తిని పబ్లికు ప్రాసిక్యూటరుగా భావించవలెను. చట్టము ఇతర శాసనములను అధిగమించుట.

(2) ప్రత్యేకించియు ఉపపరిచ్ఛేదము (1) లోని నిబంధనల వ్యాపకతకు భంగము కలుగకుండను స్మృతిలోని 326వ మరియు 475వ పరిచ్ఛేదంలోని నిబంధనలు, వీలైనంతవరకు, ప్రత్యేక న్యాయస్థానం సమక్షమునగల చర్యలకు వర్తించును మరియు ఇందు నిమిత్తం ఆ నిబంధనలలో మేజిస్ట్రేటును గూర్చి చేసిన నిర్దేశములను ప్రత్యేక న్యాయస్థానమును గూర్చి చేసిన నిర్దేశములుగా అన్వయించుకొనవలెను.

10. (1) ఈ చట్టములో నున్నదేదియు నౌకా, సైనిక లేక వైమానిక బలాల లేక సంఘం యొక్క ఏదేని ఇతర సాయుధ బలాలకు సంబంధించిన ఏదేని శాసనం క్రింద ఏదేని న్యాయస్థానం లేక ఇతర ప్రాధికారి వినియోగించదగు అధికారితకు లేక అట్టి న్యాయస్థానమునకు లేక ప్రాధికారికి వర్తించు ప్రక్రియకు భంగం కలిగించదు. వ్యావృత్తి.

(2) ఉపపరిచ్ఛేదం (1)లో పేర్కొన్న ఏదేని అట్టి శాసనం నిమిత్తం, ప్రత్యేక న్యాయస్థానమును ఒక సాధారణ క్రిమినలు న్యాయస్థానంగా భావించవలెనని సందేహ నివృత్తికొరక్కై ఇందుమూలంగా ప్రఖ్యానించడమైనది.

## అనుసూచి

(2 (డీ) పరిచ్ఛేదమును చూడుడు)

1860 లోని 45. 1. భారత శిక్షా స్మృతిలోని ఈ క్రింది నిబంధనల క్రింది అపరాధములు:-

పరిచ్ఛేదం 120 బీ;

పరిచ్ఛేదములు 143 నుండి 145 వరకు 147, 148, 151 నుండి 155 వరకు 157, 158 మరియు 160;

పరిచ్ఛేదములు 182, 183, 186 నుండి 190 వరకు;

పరిచ్ఛేదములు 193 నుండి 195 వరకు, 199, 201 నుండి 203 వరకు, 211 నుండి 214 వరకు, 216, 216ఏ మరియు 225;

పరిచ్ఛేదములు 295 నుండి 298 వరకు;

పరిచ్ఛేదములు 302, 303, 304, 307, 308, 323 నుండి 335 వరకు, 341 నుండి 348 వరకు 352 నుండి 358 వరకు, 363 నుండి 369 వరకు మరియు 376;

పరిచ్ఛేదములు 379, 380, 382, 384 నుండి 387 వరకు 392 నుండి 399 వరకు 402, 411, 412, 426, 427, 431, 435, 436, 440, 447 నుండి 462 వరకు;

పరిచ్ఛేదములు 504 నుండి 506 వరకు మరియు 509;

1959 లోని 54. 2. ఆయుధముల చట్టము, 1959 లోని ఈ క్రింది నిబంధనల క్రింది అపరాధములు:-

పరిచ్ఛేదములు 25 నుండి 30 వరకు;

1884 లోని 4. 3. భారత ప్రేలుడు వస్తువుల చట్టము, 1884 లోని ఈ క్రింది నిబంధనల క్రింది అపరాధములు:-

పరిచ్ఛేదములు 6 (3) మరియు 8 (2).

కె.ఎల్. మోహన్ పూరియ,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.

భారత ప్రభుత్వము తరపున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
ప్రభుత్వ సచివాలయ ముద్రణాలయము, హైదరాబాదు నందు ముద్రించి ప్రచురించబడినది.
1996